విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 2 మే 2025 పేజీలు : 7 వెల : 2.00


# ఉగ్రవాదుల అరాచకాలను సహించే ప్రసక్తే లేదు...



**మన వార్త** ప్రతి ఉగ్రవాద చర్యకూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారత్ తగిన సమాధానం ఇస్తుందని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తేల్చిచెప్పారు. పిరికిపందల్లా దాడులకు పాల్పడి అదే గొప్ప విజయంగా భావిస్తూ పొంగిపోవద్దని ఉగ్రవాదులకు హితవు పలికారు. ఇది నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత్ అనే సంగతి గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. ఒకరి తర్వాత ఒకరిపై వరుసగా ప్రతీకారం తీర్చుకుంటామని ఉగ్రవాదులను ఘాటుగా హెచ్చరించారు. దేశంలో ఉగ్రవాదాన్ని ప్రతి మూల నుంచీ అంతం చేస్తామని పునరుద్ఘాటించారు. ఒక్క అంగుళం భూభాగంలోనూ ఉగ్రవాదం అనేది లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.అనుకున్నది సాధించి తీరుతామని ప్రతిజ్ఞ చేశారు. ఆయన గురువారం ఢిల్లీలో ఓ కార్యక్రమంలో ప్రసంగించారు. ఉగ్రవాదంపై తాము ప్రారంభించిన పోరాటానికి అంతర్జాతీయ సమాజం మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ పోరాటంలో 140 కోట్ల మంది భారతీయుల మద్దతే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అందరి మద్దతు కావాలని చెప్పారు. ఉగ్రవాదాన్ని నామరూపాల్లేకుండా చేయడానికి ప్రపంచమంతా ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. మనమంతా చేతులు కలిపి పనిచేస్తే ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయొచ్చని తెలిపారు. ఇండియాలో దాడులకు పాల్పడి, ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ముష్కరులకు తగిన శిక్ష విధించడం తథ్యమని అన్నారు. ఉగ్రవాదం పూర్తిగా అంతమయ్యే దాకా తమ పోరాటం ఆగదని వెల్లడించారు. పహల్గాంలో దాడికి పాల్పడిన ప్రతి ఒక్క ముష్కరుడినీ వేటాడుతామని అమిత్ షా స్పష్టంచేశారు. వారు శిక్ష నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని అన్నారు. మోదీ ప్రభుత్వం ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోదని చెప్పారు. 26 మందిని హత్య చేసి, గెలిచామనుకుంటే అది పొరపాటే అవుతుందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదుల అరాచకాలను సహించే ప్రసక్తే లేదన్నారు.


## కులగణన విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం రేవంత్...




**మన వార్త** కులగణన విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టనున్న కులగణనలో తెలంగాణ మోడల్‌నే అనుసరించాలని కేంద్రాన్ని కోరారు. ఇందుకు తాము పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో గురువారం మీడియాతో సీఎం రేవంత్?రెడ్డి మాట్లాడారు. కులగణన విషయంలో తమ అనుభవాలను కేంద్రంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. "కులగణన విషయంలో రాజకీయ వివాదాలకు తావులేదు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్నదే మా లక్ష్యం. ఈ లక్ష్యంతోనే మేము కేంద్రంతో కలిసి పని చేస్తాం. మా అనుభవాలను కేంద్రంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. అవసరమైతే మా అధికారుల బృందాన్ని ఢిల్లీకి పంపించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇప్పిస్తాం. మేం రాజకీయ వివాదాలకు దూరంగా ఉంటాం. బడుగు బలహీనవర్గాల కోసం ఒక అడుగు వెనక్కి వేయడానికైనా మేం సిద్ధం' అని చెప్పారు.

### పలు జిల్లాల్లో ఈదురు గాలులు బీభత్సం...


# విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో సిబ్బంది




భూపాలపల్లి, ములుగు, ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో బుధవారం రాత్రి ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి.ఇండ్ల పై కప్పులు ఎగిరిపోయాయి. పంటలు దెబ్బ తిన్నాయి. సెంటర్లలో వడ్లు తడిసిపోయాయి. భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం పడడంతో భూపాలపల్లి, ములుగు జిల్లా కేంద్రాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. భూపాలపల్లి జిల్లాలో కేంద్రంలోని మైసమ్మ గుడి వద్ద హెూటల్ కప్పు ఎగిరిపోయి సామగ్రి దెబ్బతింది. రూ 2 లక్షల నష్టం వాటిల్లినట్లు హెూటల్ యజమాని వాపోయాడు.రెండు జిల్లాలో 50కి పైగా కరెంట్ పోల్స్, ఐదు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు కూలి కిందపడినట్లు విద్యుత్ ఆఫీసర్లు తెలిపారు. వర్షాన్ని లెక్కచేయకుండా రాత్రంతా విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో సిబ్బంది నిమగ్నమయ్యారు. ములుగు, వెలుతుర్లపల్లి , లక్ష్మీదేవిపేట, మల్లంపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో ఎక్కువ నష్టం వాటిల్లిందని ములుగు డీఈ నాగేశ్వర్ రావు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో వర్షం వల్ల దెబ్బతిన్న పంటలపై క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంక్వైరీ చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని తహసీల్దార్లను కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA






| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |







### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి

# మాధురికి అమ్మలాంటి మనసు...



**మన వార్త** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు.. స్వయంగా మాధురి క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు. ఇలా తయారైన పచ్చళ్లను ఏం చేస్తారో తెలుసా..?మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ సందర్భంగా మంత్రి సతీమణి మాధురి చేతుల మీదుగా తయారైన మామిడి కాయ పచ్చడిని కూడా వడ్డిస్తుంటారు. అంతేకాదు పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్, క్యాంపు ఆఫీసు, హైదరాబాద్ లోని తమ ఆఫీసుల సిబ్బందికి జాడీల కొద్దీ పచ్చళ్లు పంపిస్తుంటారు. మరికొన్ని జాడీల పచ్చళ్లను తమ వియ్యంకుల కుటుంబాలకు, సమీప బంధువులకు కూడా పంపిస్తుంటారు. ఇలా ఏటా పచ్చళ్ల తయారీ ప్రక్రియను మంత్రి సతీమణి మాధురి ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

## సివిల్ సప్లై హమాలీ సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలు



**మల్యాల. మే 01 (మన వార్త ప్రతినిధి)** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్యాలలో సివిల్ సప్లై హమాలీ సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండా ఎగరవేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్మికుల శ్రమతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, దేశ నిర్మాణంలో వారి త్యాగం అమూల్యమని కార్మికుల శ్రమ, పట్టుదల, అంకిత భావాన్ని స్మరిస్తూ వారికీ పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ సంఘం అధ్యక్షులు గంగారం, ఉపాధ్యక్షులు గుర్రం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు



**-చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపట్టాలిలి**

**-కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యరగని కృష్ణయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే1 (మన వార్త ప్రతినిధి )** సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో బంగ్లోస్ వద్ద మేడే జెండా ఆవిష్కరణ నిర్వహించారు.అనంతరం వివిధ డిపార్ట్మెంట్స్ లో జరిగిన మేడే కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య ఉపాధ్యక్షులు,క్వే కిష్టాఫర్ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను,హక్కులను హరించే లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మేడే అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఎం.చంద్రశేఖర్, నరసింహ, రాజు, కృష్ణమూర్తి, కళ్యాణ్, చుక్కయ్య, సుజాత, సుశీల, రాజేశ్వరి, రాజేష్, రాములు, మహేందర్, భాస్కర్, పండు ,ప్రభాకర్ ,హుస్సేన్, వినోద, అనసూర్య, వాసవి, విజయలక్ష్మి, విజయ్ కృష్ణ, రాము, గుర్రం శ్రీను,సూర్య, మంగిలాల్, తరుణ్,సందీప్ కుమార్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక జెండా ఆవిష్కరణ



**మల్యాల. మే 01(మన వార్త ప్రతినిధి)** అంతర్జాతీయ శ్రామికుల దినోత్సవం సందర్భంగా మల్యాల బ్లాక్ చౌరస్తాలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంతమ్మ ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి శ్రమజీవుల యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో యూత్ ఫోరం అధ్యక్షులు కొక్కుల రఘుబాబు, లాల్ మొహమ్మద్, దశరథం రామచంద్రం, ఆనందం, అర్జున్,హనుమండ్ల, జయశ్రీ, నీరజ, రాజవ్వ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్యాబోధన



**రామాయంపేట మే 01(మన వార్తా ప్రతినిధి నరేందర్)** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యా బోధన అందించడం జరుగుతుందని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంగ్లీష్, జువాలజీ అధ్యాపకులు యాదగిరి, స్వామి అన్నారు. గురువారం మండలంలోని కోనాపూర్ గ్రామంలో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి ప్రభుత్వ కళాశాలలో విద్యాబోధనపై వారికి అవగాహన కల్పించారు. రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవం గల అధ్యాపకుల తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. విశాలమైన తరగతి గదులతో పాటు ఇతర వసతులు ఉన్నాయని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చేరాలని వారు సూచించారు. ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు బస్ పాస్ సౌకర్యం ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో బైపిసి, ఎంపీసీ, సి ఈ సి, హెచ్ ఈ సి గ్రూపులతో పాటు ఒకేషనల్ విభాగంలో ఎలక్ట్రికల్, ఆఫీస్ అసిస్టెంట్ షిప్, అకౌంటెంట్ టాక్సేషన్ గ్రూపులు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఉన్నాయని విద్యార్థులకు వివరించారు. అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్ కళాశాలలో చేరి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా వారు సూచించారు. ప్రభుత్వ కళాశాలలో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నట్లు లెక్చరర్లు తెలిపారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో (సిపిఐ) ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 1(మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో మార్కెట్ ఏరియా, పెద్ద బజార్ హమాలి వర్కర్స్ యూనియన్, గణేష్ టెంపుల్ ఏరియా, లక్ష్మీదేవి పల్లి అడ్డ ఆటో వర్కర్స్ యూనియన్, లక్ష్మీదేవి పల్లి సివిల్ సప్లై హమాలీ యూనియన్, లక్ష్మీదేవి పల్లి బైక్ మెకానిక్ వర్కర్స్ యూనియన్, ఆధ్వర్యంలో మేడే వేడుకల్లో పాల్గొని జెండావిష్కరించిన కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా .సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ఎస్.పి.ఆర్. స్కూల్ ఎల్లాపూర్ ప్రభంజనం




**హసన్ పర్తి మే01(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా 66వ డివిజన్ హసన్పర్తి మండలం ఎల్లాపూర్ శివారులోని ఎస్.పి.ఆర్. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ శ్రేణి ఫలితాలు సాధించి విజయకేతనం ఎగరవేసింది. కేవలం బోధన మాత్రమే కాకుండా నిర్దిష్ట నైపుణ్యాల పరిజ్ఞానాన్ని అందిస్తూ, విలువలే ప్రధానంగా కొనసాగుతున్న ఎస్.పి.ఆర్. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల గత 16 సంవత్సరాల నుండి నూటికి నూరు శాతం ఫలితాలతో విజయఢంకా మోగిస్తూ వస్తుంది.తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 586 మార్కులతో యు,సాయిశ్రీ, 585 మార్కులతో, టి. ఆనంది, 532 మార్కులతో, ఎమ్. సాయితక్ష, 581 మార్కులతో, కె. రఘువీర్ విజయ కేతనం ఎగరవేసారు. పరీక్షకు హజరైన 275 మంది విద్యార్థులలో 560 అంతకన్న ఎక్కువ మార్కులతో 34 మంది విద్యార్థులు 550 అంతకన్న ఎక్కువ మార్కులతో 56 మంది విద్యార్థులు మరియు 500 అంతకన్న ఎక్కువ మార్కులతో 171 మంది విద్యార్థులు పరీక్షకు హజరైన ప్రతి విద్యార్థి 75 శాతం మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారి గుణశీలాలు అభివృద్ధి చెందేలా మరియు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు పొందేలా కేవలం పదవతరగతి ఫలితాలలోనే కాకుండా అన్ని రకాల పోటి పరీక్షలకు సన్నద్ధం చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న పాఠశాల ఎస్.పి.ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జగన్ మోహన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ,ఇంతటి ఘన విజయం సాధించడానికి గల కారణం పాఠశాలలో నిర్వహించే ప్రత్యేకమైన బోధనా వ్యూహాలు, నిర్దిష్ట ప్రణాళికలు, ప్రతి కార్యక్రమంలో నైతిక, సామాజిక విలువలు ఉండేలా బోధిస్తూ, విద్యార్థులో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిచేలా విద్యను అందిచడమే అని మాట్లాడుతూ, ఈ ఫలితాలలో ఉపాధ్యాయుల యొక్క అపూర్వమైన సహకారం కూడా ఎంతో ఉందని వారికి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శేషగిరి రావు మాట్లాడుతూ ప్రస్తుత విద్యావిధానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ విద్యార్థులకు సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తూ, వారు పోటీ పరీక్షలను ఎదుర్కొనేలా ప్రత్యేక శిక్షణ ఇస్తూ, తరగతులలో వెనుకబడిన విద్యార్థులకు బృహత్తర పద్ధతుల్లో పాఠ్య ప్రణాళికల. ను రూపొందించి భోధించడం వలన గణనీయమైన అభివృద్ధిని సాధించగలుగుతున్నామని తెలిపారు. ఈ ఫలితాల సాధనలో ముందంజలో నిలిచిన విద్యార్థులను, అన్ని రకాల సహకారాలను అందిస్తున్న తల్లిదండ్రులను, అంకిత భావంతో పాఠ్యాంశాలను బోధిస్తున్న ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ మే 01 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి స్వగృహంలో వారిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు , వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళినీ మర్యాద పూర్వకంగా కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామి లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గా విధులు నిర్వహించిన రాజమౌళి అభిందనీయుడు అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించిన ఆర్యవైశ్య నాయకుడు రాజమౌళి నాచారం దేవస్థానం వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం, గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతూ మంచి పేరు తెచ్చుకున్న రాజమౌళి పలువురికి ఆదర్శం అని అన్నారు.

# మే డే ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి



**బూర్గంపాడు, మనవార్త** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల పరిధిలోగల సారపాకలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) ను ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐ టి సి( పి ఎస్ పి డి) గేటు సిపిఐ స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం సారపాక ప్రధాన కూడలి వద్ద మరియు ఏఐటీయూసీ కపర్తి భవన్ అదేవిధంగా మరికొన్ని పరిసర ప్రాంతాలలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను జ్ఞాపకం చేసుకుంటూ ఎర్రజెండాను ఎగురవేశారు. మే డే రోజున నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు సింగమనేని ప్రసాద్ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికవర్గ డిమాండ్లకు మద్దతుగా గొప్ప అంతర్జాతీయ ప్రదర్శన కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించింది . 1886 మే 1న ప్రారంభమై మే 4న హేమార్కెట్ వ్యవహారంలో ముగిసిన యునైటెడ్ స్టేట్స్‌లో జరిగిన సార్వత్రిక సమ్మెను స్మరించుకోవడానికి అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ ఈ తేదీని ఎంచుకుంది అని ఆయన తెలియజేశారు. సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని చట్టబద్ధంగా స్థాపించడానికి, శ్రామికవర్గం యొక్క డిమాండ్ల కోసం మరియు సార్వత్రిక శాంతి కోసం మే మొదటి తేదీన అన్ని సోషల్ డెమోక్రటిక్ పార్టీ సంస్థలు మరియు అన్ని దేశాల ట్రేడ్ యూనియన్లు శక్తివంతంగా ఇచ్చే ప్రదర్శనే మే డే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఐటిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్,ప్రధాన కార్యదర్శి సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారులు తన్నేరువెంకటేశ్వర్లు, స్వామి గౌడ్, పారుపల్లి శ్రీనివాస్, సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ అధ్యక్షుడు పేరాల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు ప్రజానాట్యమండలి కోటమర్తి శ్రీనివాస్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బల్లెం నాగయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, జనరల్ సెక్రటరీ పత్యం ఉపేందర్ మహిళా కార్మికురాలు లక్ష్మి, భవన నిర్మాణ అధ్యక్ష కార్యదర్శులు శివ, వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు గంట నరసింహారావు, రెడ్డి, లక్ష్మి, సీత, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మేడే అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగించాలి



**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే ఒకటి( మన వార్త ప్రతినిధి )** సుజాతనగర్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిఐటియు జెండా ఆవిష్కరణ సిఐటియు మండల నాయకులు నర్రా శివరామకృష్ణ జండా ఎగరవేశారు అనంతరం సభలో రైతు సంఘం జిల్లా నాయకులు కున్సోత్ ధర్మ గారు మాట్లాడుతూ ఆనాడు అమెరికాలోనే చికాగో నగరంలో హే మార్కెట్లో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటంలో ఒక కార్మికుడు తన చొక్కాని రక్తంలో ముంచి ఎగరేసిన రోజు 8 గంటల పని దినాలు సాధించుకున్న రోజు మే డే అని కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు రద్దు చేసిన నాలుగు లేబర్ కోడులు [illegible] అని రానున్న కాలంలో మేడే అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం సుజాతనగర్ మండల కేంద్రం నుండి సుజాతనగర్ గ్రామపంచాయతీ వరకు భారీ మోటార్స్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు మన ప్రియతమ నాయకులు అమరజీవి కామ్రేడ్ కాసాని అయిలయ్య కాసాని లక్ష్మీ విగ్రహాలకు పూలదండలు వేసి ఘనమైన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు కొండె కృష్ణ గండమాల భాస్కరరావు జ్యోతిరామ్ భూక్య శంకర్ వీర్ల సత్యం ఉడుగుల శ్రీకాంత్ ఉగం కోటేశ్వరావు చిమట వెంకటేష్ నర్లగొర్ల రమేష్ మద్దెల ప్రసాద్ సిరిగిరి మురళి వీర్ల మల్లేష్ ఎస్ కే బాబా కాసు శ్రీనివాస్ రెడ్డి కాంతారావు కోరుబోయిన నాగేశ్వరరావు చింతలపూడి సాయికుమార్ కోలాహలం శ్రీధర్ రాజు మైనేని వెంకటేశ్వరరావు చిత్తరి రాజా కసనబోయిన యకయ్య గూగుల్ జగన్ పూనేం శంకర్ చేతుల సుందర్ పగడాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలస్తంభం..



**ఇల్లంతకుంట మే 01(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు ):** ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మే డే 139వ సందర్భంగా పెద్దలింగాపూర్ గ్రామంలో జెండా కార్యక్రమం చెపట్టి అనంతరం కార్మికులకు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి కండువలు అందజేసి వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం సిరిసిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నేరం నర్సయ్య,కేతిరెడ్డి నవీన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు దేశ నిర్మాణ శిల్పులని వారి శ్రమ లేకుండా అభివృద్ధి అసాధ్యమని అన్నారు.కార్మికులు పని చేసే ప్రతిచోటా వారి వంతు శ్రమ,అంకితభావం నిండి ఉందన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువులా పనిచేసే ఈ వర్గాన్ని గుర్తించి,వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అసంగటిత రంగ కార్మికులకు ప్రత్యేక గుర్తింపు కల్పించి వారికి సహాయం చేసే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగిన విషయం అని అన్నారు.ఇప్పటికీ పలు రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి అవసరమని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు.కార్మికుల పట్ల ఉన్న అసమానతలు తొలగించేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని,కార్మికుల శక్తిని గౌరవించడమే నిజమైన అభివృద్ధికి నాంది అని అన్నారు.దేశ అభివృద్ధికి జీవనాధారమైన వారిని గౌరవించడం,వారికో భద్రమైన జీవితం కల్పించడం తో పాటు వారి జీవితాల్లో వెలుగు నింపాల్సిన అవసరం ఉందని అని అన్నారు.అనంతరం కండువాలు అందజేసిన కేతిరెడ్డి నవీన్ రెడ్డి కి గ్రామ పక్షాన కార్మికులు కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎర్రబాబు,కౌటం రవి నాయకులు ఏఎంసీ డైరెక్టర్ కేతిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎద్దు కుమార్,పసుల బాల్ రాజ్,పసుల పర్శరాంలు,గాదె మధు,దర్శనం లక్ష్మణ్,కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో కార్మికులకు సన్మానం..



**వేములవాడ , మే 01 (మన వార్త ప్రతినిధి నందు రావు)** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా, చందుర్తి మండల కేంద్రంలోని జనతా గ్యారేజ్ యజమాని అజ్జు భాయ్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాపాడాలని అన్నారు.. కార్మికులు ఐక్యంగా ఉంటూ చికాగో అమరుల పోరాట స్ఫూర్తితో కార్మికులంతా హక్కుల కోసం పోరాడాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో, కార్మిక సంఘం నాయకులు మెంగని రవి , తోట లచ్చయ్య, పొంచెట్టి శ్రీనివాస్, శనిగారపు ప్రకాష్, లింగంపల్లి మల్లయ్య, పత్తిపాక నర్సయ్య, చిర్రం రాజమల్లు, గసికంటి జితేందర్, చింతం శంకర్, మహమ్మద్ మన్వర్ , తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుల నియామకం




**శంకరపట్నం:మే01(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం, చిగురుమామిడి మండలాల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా మండల అధ్యక్షులను నియామకం చేసినట్లు కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ కాల్వ మధుబాబు తెలిపారు. శంకరపట్నం మండల అధ్యక్షుడిగా కాచాపూర్ గ్రామానికి చెందిన కాల్వ కిషన్, చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా పచ్చిమట్ల లింగమూర్తి లను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా రక్షణ చట్టాలు వినియోగదారులకు చట్టాలు విద్య హక్కు చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ సమాజంలో జరుగుతున్న అసమానుతులను మాదక ద్రవ్యాలు కుల వివక్షత వంటిని వ్యతిరేకం చేస్తూ నివారణ చర్యలుగా పాటించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కాల్వ కిషన్, పచ్చిమట్ల లింగమూర్తిలు మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో ఇంత పెద్ద ఆర్గనైజేషన్ వ్యవస్థలో అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**మల్యాల. మే 01(మన వార్త ప్రతినిధి)** భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి భారతీయ జనతా పార్టీ మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. భారత దేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. బుదవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో, జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన తప్పుల తడకగా లెక్కలు చేసి మళ్లీ లెక్కిస్తామని ప్రకటన చేసిన కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించిందని అధికారం పోయాక విమర్శలు తప్ప చేసేది ఏం లేదు కానీ మోదీ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ ఎస్టీ, ప్రతి కులస్తులు అందరూ స్వాగతిస్తున్నారు ఈ కులగణణ 'సమ్మిళిత వృద్ధి' వేగం గా పుంజుకుంటుందని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబరులో జన, కులగణనను ప్రారంభించి, రెండేళ్లలో ముగించనున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బొట్ల ప్రసాద్. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. బుడిగె సురేష్. రమ. కోను శ్రీనివాస్. రాజ్ కుమార్. చిన్న మల్లేశం. నీలం రవి. రుత్త కిషన్. బొమ్మిన పరమేష్. గుండేటి గంగారం. గంగిశెట్టి రాజేశం. పొన్నగంటి రవి. సంఘ శంకర్. సునాకుల శ్రీనివాస్. హరీష్. ఉప్పుల సంతోష్. నాయకులు, బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 1( మన వార్త ప్రతినిధి )** సుజాతనగరమండలం, కోమటిపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా జెండా ఆవిష్కరించి,వేడుకలు జరిపిన సిపిఐ నాయకులు ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూక్య దస్రు గారు, సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు గారు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు , తాళ్ల వెంకటేశ్వరరావుభూక్య శ్రీను మాజీ ఎంపిటిసి మూడు గణేష్ బొడ్డు కేశ్వరరావు రవి కోర లక్ష్మణ్ , అజ్మీర జానీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు పాపారావు ధర్మ రావు , కత్తి వెంకన్న భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని,విద్యార్థులకు శాలువాతో సన్మానం




**ములుగు మే 1 మనవార్త** ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు ఎదిగిన ప్రతి ఒక్కరు తాము పుట్టిన జన్మభూమికి సేవలు చేయాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రజా ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడానికి చర్యలు తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.విద్యను బోధన చేసే ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదని, జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేయడంతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు జిల్లా విద్యార్థినీ విద్యార్థులను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.63 శాతం విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, రానున్న విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలకు ఫీజులు చెల్లించడంలో ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల తమ పిల్లలను పంపించాలని అన్నారు. ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని తాను సైతం ఇప్పటికీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ విద్యను అభ్యసిస్తున్నానని అన్నారు. మంచి జ్ఞానం పొందిన విద్యార్థులు పది మందికి తమరి జ్ఞానాన్ని పంచాలని, ఏజెన్సీ జిల్లాగా పేరు పొందిన ములుగు జిల్లాలో ఉన్నత స్థానాలు ఎదిగిన వారు తమ సేవలను కొనసాగించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం జిల్లాలో తక్కువ శాతం లో ఉత్తీర్ణత ఉన్నప్పటికీ ఈసారి 97.63 ఉత్తీర్ణత సాధించడం హర్షించదగ్గ విషయమని, ఉత్తమ ఫలితాలు సాధించిన 35 మంది విద్యార్థులలో 25 మంది విద్యార్థినిలు ఉన్నారని, నలుగురు మాత్రమే ప్రవేటు పాఠశాలలు చెందిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సర కాలంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిత్యం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు భగవంతునితో సమానమని ప్రతి ఉపాధ్యాయుడు తమ స్వంత పిల్లలగా చూసుకుంటూ నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి అభినందించి, శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీ చీర్లవంచ గ్రామంలో ప్రపంచ కార్మిక 139 వ మేడే కార్యక్రమం



**వేములవాడ , మే 01 (మన వార్త ప్రతినిధి నందు రావు)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ చీర్లవంచ గ్రామంలో ప్రపంచ కార్మిక 139 వ మేడే కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామపంచాయతీ ఏఐటీసీ జిల్లా కన్వీనర్ దుండపల్లి రవీందర్ వేములవాడ అర్బన్ మండల వైస్ ప్రెసిడెంట్ ఈశ్వరి దేవయ్య వేములవాడ గ్రామపంచాయతీ మండల కార్యదర్శి గుడిగందుల రమేష్ కురుమగున్నయా దుంద్రపల్లి లక్ష్మీనారాయణ కాంసాని రాజనర్సు కాముసాని నాగరాజు కంసాని వెంకటేశ్వర్లు చిట్యాల రాజయ్య మాన్వాడ పరమేష్ ఆలుగొండ ఎల్లయ్య అట్లాగే భవన నిర్మాణ కార్మిక నాయకులు మెతుకు లచ్చయ్య మానువాడ పరశురాములు గొంటి అంజయ్య ఈ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్షా



**హనుమకొండ మే 01(మనవార్త ప్రతినిధి):** వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ల సమక్షంలో రెవెన్యూ, కుడా, ఆర్ అండ్ బీ,స్కిల్ డెవలప్మెంట్, ఇతర శాఖల అధికారులతో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజక వర్గం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇంటేగ్రేటెడ్ మోడల్ స్కూల్ ఏర్పాటు,కాజీపేట బస్టాండ్, కాజీపేట దర్గా ఆర్వోబీ, తదితర అభివృద్ధి అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థల భవనాలకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలని, ఆ భూముల సర్వే రిపోర్ట్ ను అధికారులు అందజేయాలన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ బావు సింగ్,కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడే ఫైరింగ్ రేంజ్ ప్రారంభోత్సవం నార్సింగ్ హాజరుకానున్న ఐజి చంద్రశేఖర్ రెడ్డి




**మే 1(మన వార్త ప్రతినిధి నరేందర్)** నార్సింగి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ ప్రారంభోత్సవం నేడు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనుంది. ప్రారంభోత్సవ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి గురువారం తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ రంగనాయక, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్, చెగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, ఆర్.ఐ శైలెందర్ పోలీస్ సిబ్బంది తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నార్సింగి గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న ఫైరింగ్ రేంజ్ పనులు పూర్తి అయ్యాయని, ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవానికి సిద్దం అవుతుందని అన్నారు. గతంలో ఫైరింగ్ ప్రాక్టీస్ కొరకు వేరే జిల్లా లోని ఫైరింగ్ రేంజ్ కు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు మెదక్ జిల్లా పోలీస్ సిబ్బందికి ఇక్కడి ఫైరింగ్ రేంజ్ కల సాకారం కాబోతుందని అన్నారు. నేడు ఐజి చేతుల మీదగా ప్రారంభోత్సవానికి సిద్దం అవుతుందని అన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



**చేగుంట మే 01 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చేగుంట మండల వ్యాప్తంగా మే డే గురువారం కార్మిక సంఘాల నాయకులు జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేగుంట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అధ్యక్షులు తలారి లింగం. వడియారం గాంధీ చౌరస్తా వద్ద మాది కార్మిక సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ సఫాయి కార్మికులతో కలిసి జండావిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులకు సకాలంలో వేతనాలు ప్రభుత్వం చెల్లకించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం కార్మికులకు పనికి తగ్గ వేతనాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్య దళారులు కొన్ని పరిశ్రమల్లో కార్మికుల చేత 12 గంటలు పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్లు , సంబంధిత అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి పని భారం నుంచి కార్మికులకు సడలింపు కల్పించాలన్నారు. పరిశ్రమల యజమాన్యం శ్రమ దోపిడికి పాల్పడుతున్నారు. అలాంటి పర్సనల్ పై తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పారిశుద్ధ కార్మికులను మాజీ అధ్యక్షుడు వెంకట్ గౌడ్ మేడే సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు గడ్డమీది సత్యనారాయణ, సాకలి సత్తయ్య, పాపయ్య, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్య సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**
భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ శత జయంతి ఉత్సవాల సందర్భంగా భువనగిరి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రోజు భువనగిరి బస్టాండ్ లో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. మజ్జిగ శరీరంలోని వేడిని తగ్గిస్తుందని , జీర్ణవ్యవస్థకు మేలు చేసే బ్యాక్టీరియాను ఉత్పత్తి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎండాకాలంలో తప్పనిసరిగా మజ్జిగను తీసుకోవాలని ఆయన కోరారు. మజ్జిగ తాగడం వల్ల ఎసిడిటీ , గ్యాస్ , అల్సర్ , గుండెల్లో మంట తదితర సమస్యలకు ఉపశమనం కలుగుతుందని , అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. భువనగిరి సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రజలకు , ప్రయాణికులకు అందించే సేవలు చాలా గొప్పవని , సమితి సభ్యులను అభినందించారు. నేటి గురువారం మజ్జిగ దాత చొల్లేటి లక్ష్మి నరసింహా రావు , వీరు నాగేందర్ , విఫణిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు సోమ కృష్ణమూర్తి , పెంట బాలరాజు , కట్టా మహేష్ , ఆర్టీసీ స్టేషన్ మేనేజర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |


# గ్రామాలకు పరిశుభ్రమైన తాగునీరు ను సరఫరా చేయాలి



**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వనులు వేగవంతంగా సాగేలా చర్యలు చెపట్టాలి..**
**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**హనుమకొండ మే 01(మనవార్త ప్రతినిధి):** జిల్లాలోని ప్రతి గ్రామం, ఆవాసాలకు పరిశుభ్రమైన తాగునీరును సరఫరా చేయాలని, అందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట్ల అద్దె ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. జీడబ్ల్యూఎంసి పరిధిలో కూడా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలు, ఆవాసాలలో తాగునీరు సరిగా సప్లై అవుతుందా లేదా అనేది చూడాలన్నారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ సరిగ్గా జరిగే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు వేగంగా చేయాలన్నారు. ఆయా గ్రామాల లబ్ధిదారుల జాబితాను ఆన్లైన్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో బేస్మెంట్ దశకు వచ్చిన లబ్ధిదారులకు బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సంఖ్యను శుక్రవారం రోజున గ్రామాల వారీగా అధికారులు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ జాబితాను సమర్పించాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాలలో లబ్ధిదారుల వివరాలను అందజేస్తే అందుకు సంబంధించి ప్రొసీడింగ్స్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. చేయూత పింఛన్లు, రాజీవ్ యువ వికాసం పై కలెక్టర్ మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక జాబితా ఈ నెల 10వ తేదీ నాటికి పూర్తి కావాలన్నారు. జాబితా లోని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రవీందర్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీలత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్

# ఆధ్వర్యంలో మండల క్రియాశీలక కార్యకర్తల సమావేశం



**గజ్వేల్ మే01 (మన వార్త ప్రతినిధి జి మురళి)**
రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మెదక్ ఎంపీ శ్రీ మదవనేని రఘునందన్ రావు అన్న గారి మరియు జిల్లా రథ సారథి భైరి శంకర్ అన్న గారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని పిడిచేడ్ గ్రామంలో మండల ముఖ్య నాయకు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంకీ ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్ గారు పాల్గొన్నరు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అదేవిధంగా దేశవ్యాప్త జనగణనతో పాటు కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం లోని నరేంద్ర మోడీ గారు తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం అని మొన్న జమ్మూ కాశ్మీర్ జరిగిన తీవ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాబోయే రోజుల్లో ఖచ్చితంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు పాకిస్తాన్ పై తగిన చర్యలు తీసుకుంటారని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ లు ఎల్కంటి సురేష్, బండారి మహేష్ సీనియర్ నాయకులు వాంజరి రాజు, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్, మండల నాయకులు ఇప్ప స్వామి, బాలయ్య, కర్ణల శ్రీనివాస్ , బోయిని సత్యం, ప్రభాకర్, భీం కూమార్, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మహేష్ చారి, అనిల్, వినోద్, అరవింద్, కూమార్ గౌడ్, సాయికిరణ్, స్వామి , లక్షణ్ రెడ్డి ,మురారి లక్ష్మణ్, బాలకోటి, శ్రావణ్, అంజగౌడ్, రాజు , కనకరాజు, ప్రభు, అరవింద్ రెడ్డి, రాములు, చందు, నవీన్, శ్యాం, రాజు, కనకరాజు, నాగరాజు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల టాపర్ రాజేశ్వర్ని సన్మానించిన తహసిల్దార్, ఎస్సై



**చిన్న శంకరంపేట మే 1 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని రాజేశ్వరి చిన్న శంకరంపేట మండల టాపర్గా రావడం చాలా సంతోషమని మండల తహసిల్దార్ మన్నన్ అన్నారు చిన్న శంకరంపేట మండలంలోని మడూర్ జిల్లా ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థిని రాజేశ్వరి ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో 570 మార్కులు సాధించి మండల టాపర్ గా రావడం జరిగింది, ఈ సందర్భంగా రాజేశ్వరిని స్థానిక తహసిల్దార్ మన్నన్, ఎస్సై నారాయణ గౌడ్,లు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు, వ్యవసాయ కుటుంబంలో జన్మించిన రాజేశ్వరి పట్టుదలతో ప్రభుత్వ పాఠశాలలో చదివి మండలంలో మొదటి స్థానం రావడం చాలా సంతోషమని వారు తెలిపారు, విద్యార్థిని రాజేశ్వరి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో చదవలేక ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం జరిగిందని, మడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ప్రోత్బలం వారు నేర్పించిన విద్యా బుద్ధులతో మంచి మార్కులు సాధించడం జరిగిందని, విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకువస్తానని భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేస్తానని విద్యార్థిని రాజేశ్వరి తెలిపారు, తహసిల్దార్ మన్నన్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధించే ఉపాధ్యాయులు అంతా కూడా మంచిర్యాంకులతో ఉద్యోగాలకు రావడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించడం జరుగుతుందని, తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు, ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణగౌడ్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, క్రీడోపాధ్యాయుడు నరేష్, మాజీ సర్పంచ్ లక్షపతి, నాగరాజు, విశ్వం పంతులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో జనగణన కులగనన..మోడీ చారిత్రాత్మకమైన నిర్ణయం




**-ప్రధాని నరేంద్ర మోడీ చిత్రవటానికి పాలాభిషేకం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం అధ్యక్షతన జాతీయ జనగణన మరియు కులగననకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ స్థానిక వినాయక చౌరస్తా వద్ద నరేంద్ర మోడీజీ చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ , బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ మోడీ జీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయా స్థాయిలో కులగనన చేస్తామని ప్రకటించింది. సామాజిక న్యాయం కోసం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని నరేంద్ర మోడీకి భువనగిరి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కలలో కులగనన చేర్చాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనాలు కలగబోతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకించడం తప్పు అన్నారు. దేశ ప్రజలకు న్యాయం జరగాలని ఆలోచన చేస్తున్న మోడీ సర్కార్ పై నిప్పులు చేరడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్ , బిజెపి నాయకులు పాశం భాస్కర్ , కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి , మాయ దశరథ , దుర్గాపతి లక్ష్మీనారాయణ , పట్నం శ్రీనివాస్ , సుర్వే శ్రీనివాస్ , వైజయంతి , పట్నం కపిల్ , కిషన్ నాయక్ , జంగం నరసింహ చారి , మహమ్మద్ , శ్రీశైలం , సంతోష్ , రమేష్ , నరసింహారావు , భరత్, సుధాకర్ , శివ శంకర్ , సతీష్ , రాజ్ కుమార్ , కొలిచిలుమ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కలెక్టర్ హనుమంతరావు



**-విద్యకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తా...**
**-పేదరికం రూపుమాపేందుకు విద్య ఒక్కటే మార్గం...**
**-ఒక్కొక్క విద్యార్థి ఒక్కో కుటుంబం అని మర్చిపోవద్దు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఫలితాలు మెరుగుపరచాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీలో 98.09 శాతం సాధించిన ధీరజ్ కుమార్ , అదే కళాశాలలో ఇంటర్ సి.ఈ.సి లో 91.60 శాతం శ్రేష్ట , ఒకేషనల్ కోర్స్ లో ఎం ఎల్ టిలో 98.80 శాతం సాధించిన నందిని , వలిగొండ ఎస్ .వి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపిసి లో 96.59 శాతం సాధ్వించిన గంజి సరస్వతి , యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ హెచ్. ఈ సి లో 93.40 శాతం సాధించిన అభిలాషలను వారి తల్లిదండ్రుల తో సహా శాలువాలు కప్పి మెమెంటో లను అందించి అభినందించిన జిల్లా కలెక్టర్.గురువారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మండలాల కళాశాల ప్రిన్సిపల్స్ తో జిల్లా కలెక్టర్ హనుమంతరావు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి విద్య ఎంతగానో దోహదం చేస్తుందని , అందుకు ప్రతి ఒక్కరూ చదువుకునేలా ప్రోత్సహిస్తానని ఆత్మవిశ్వాసం కల్పించి ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తానని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు గట్టి పునాది వేస్తానని , వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చి దిద్దుతానన్నారు. ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థికి మార్గ దర్శకులు కావాలన్నారు. ప్రభుత్వ విద్య పట్ల విద్యార్థుల్లో నమ్మకం కలిగేలా అంకితభావంతో పని చేయాలన్నారు వారిలో మానసిక ధైర్యాన్ని కల్పిస్తూ విద్య పట్ల ఇష్టత కల్పించాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరిని ప్రభుత్వ కళాశాలలో చేరే విధంగా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఫ్లెక్సీ , పాంప్లెట్ల ద్వారా అత్యధిక మార్కులు సాధించిన వారి వివరాలను పొందుపరిచి విస్తృత ప్రచారం చేపట్టి ప్రభుత్వ కళాశాలలో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండలాల వారీగా సంబంధిత ప్రిన్సిపల్స్ కళాశాలల వారీగా వచ్చిన శాతమే కాకుండా కళాశాలలో చదివిన వారందరూ ఉత్తీర్ణులవ్వాలని ఉన్నత విద్య అభ్యసించేలా కృషి చేయాలన్నారు. మొదటి , రెండు సంవత్సరాలలో ఫెయిల్ అయిన విద్యార్థుల పైన ఎక్కువ శ్రద్ధ పెట్టి వారిని చదివించి సప్లమెంటరీ పరీక్షలలో అందరూ పాసై డిగ్రీలో చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి , ఆర్డీవో కృష్ణారెడ్డి , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి , ఎస్సీ షెడ్యూల్ కులాల శాఖ అభివృద్ధి అధికారి వసంత కుమారి , ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి , విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**చిన్న శంకరంపేట మే 01 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నేటి నుండి 15 రోజులపాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు, ఈ క్యాంపు లో భాగంగా ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులకు, అల్లికలు, పెయింటింగ్ డ్రాయింగ్, వంటి వాటిపై ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి పుష్పవేణి తెలిపారు, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు అవకాశం సద్వని చేసుకోవాలని ఆమె తెలిపారు,

## యశోధ ఆసుపత్రిలో వృద్ధురాలికి బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్ సక్సెస్




**-యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ వైద్య అధికారి డాక్టర్ కె. ఎస్ కిరణ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గతంలో బ్రెయిన్ ట్యూమర్ వచ్చిన వాళ్ళు మా జీవితం ఇక్కడికే అయిపోయిందని చాలా బాధ పడేవారని , అలాంటి వారికి అవగాహన కల్పించాలని యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కే. ఎస్. కిరణ్ న్యూరో సర్జన్ అన్నారు.యదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సంకల్ప కాన్ఫరెన్స్ హాల్లో డాక్టర్ కె.ఎస్ కిరణ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామానికి చెందిన శెట్టి ఐలమ్మ వయసు 65 సంవత్సరాల మహిళకు తలలో పెద్ద గడ్డతో తీవ్రమైన నొప్పితో బాధపడుతూ మార్చి తొమ్మిదవ తారీఖున ఉదయం తొమ్మిది గంటల నుండి దాదాపు మూడు గంటల పాటు ఆమెకు నాలుగు చేతులు , కాళ్ళు అచేతనంగా స్పందించ కుండా అయిపోయి మూత్ర నాల సమస్యలు , తీవ్ర ఇబ్బందులతో యశోద హాస్పటల్ సికింద్రాబాద్ కు వచ్చిందని తెలిపారు. ఇట్టి పరిస్థితుల్లో ఉన్న మహిళకు వెంటనే మేము ఆమెను ఎమ్మారై బ్రెయిన్ చేయగా ఎడమ ఫ్రంటల్ ప్రాంతంలో అనూహ్యంగా 64 , 66 సెంటీమీటర్ పరిమాణంలో ఒక పెద్ద యాక్సియల్ మాస్ ఉందని (ఎస్.ఎన్.డి , ఈ.ఎస్.బి ఏం.ఆర్) వైద్య పరీక్షలు నిర్వహించి స్పెక్ట్రోస్కోపీలో ఫలితాలు మెని జియోయాను సూచించామని అన్నారు. డాక్టర్ ఎం.ఎస్ కిరణ్ , ట్యూమర్ స్పెషలిస్ట్ , యశోద హాస్పిటల్ వైద్య సిబ్బంది , మేము వెంటనే అది ఎడమ చేసి ఫ్రంటల్ మెనిందోయాగా గుర్తించి ఎస్ ఓ సీ మొత్తం తొలగించాలని నిర్ణయించి దీనితో పాటు ఎడమ ఫ్రంటూ టెంపోరల్ క్రానియాట మీ చేసి పేషంటును మూడు రోజుల్లో సాధారణ స్థితికి తీసుకొచ్చామని తెలిపారు. ఆమెకు 11వ తారీఖు హాస్పిటల్ నుండి డిచార్జి ముందు సిటీ స్కాన్ చేయగా ఆమెకు సర్జరీ చేసిన భాగము పూర్తిగా సాధారణంగా ఉందని నిర్ధారణ చేశామన్నారు. అనంతరం పేషెంట్ శెట్టి ఐలమ్మ మాట్లాడుతూ నాకు తీవ్రమైన నొప్పితో కాళ్లు చేతులు పని చేయని పరిస్థితిలో వెంటనే యశోద హాస్పిటల్ , సికింద్రాబాద్ కు మా కుటుంబ సభ్యులు తీసుకెళ్లినారని , అక్కడ వెళ్లిన వెంటనే హాస్పిటల్ డాక్టర్లు నాకు వైద్య పరీక్షలు నిర్వహించి నా తలలో స్పెక్ట్రోస్కోపీలో క్యాన్సర్ గడ్డను గుర్తించి వెంటనే యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ డాక్టర్లు వారి సిబ్బంది కలిసి రెండు మూడు రోజుల్లో ఆపరేషన్ చేసి తిరిగి క్షేమంగా ఇంటికి పంపించారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటాద్రి , జనరల్ మేనేజర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే కార్మికుల పోరాట స్ఫూర్తికి చిహ్నం...



**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు భట్టుపల్లి అనురాధ.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మే డే కార్మికుల పోరాట స్ఫూర్తికి చిహ్నం అని రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం రోజున భువనగిరి పట్టణంలో ఘనంగా అంతర్జాతీయ మే డే దినోత్సవం నిర్వహించడం జరిగింది. సింగన్నగూడెం , హౌసింగ్ బోర్డు కాలనీ , హన్మాన్ వాడ పట్టణంలోని సిపిఎం జెండాలను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ అమెరికాలోని 1886 లో అమెరికాలో , చికాగో నగరం హే మార్కెట్ లో 8 గంటల పని కోసం ఆందోళన చేస్తున్న సమయంలో పెట్టుబడిదారుల పక్షమైన పోలీసులు కార్మికులపై కాల్పులు జరిపి అనేక మంది ప్రాణాలు , త్యాగాలు చేసి 8 గంటల పని దినాన్ని సాధించుకున్నారని తెలియజేశారు. ఆనాటి మే డే స్ఫూర్తికి విరుద్ధంగా నేడు మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని 8 గంటల పని స్థానంలో 12 గంటల పనిని ప్రవేశపెట్టిందని , మోదీ విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణం సింగన్నగూడెం హౌసింగ్ బోర్డ్ ఎల్బీనగర్ , తారకరామ నగర్ , అర్బన్ కాలనీ , హన్మాన్ వాడవలలో సిపిఎం జెండాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోపట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు , పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య , కల్లూరి నాగమణి , కమిటీ సభ్యులు చింతల శివ , కొత్త లలిత , చింతల సత్యనారాయణ , మద్ది నరసింహ , బేర సంజీవ , లింగమూర్ , తికోటగిరి బ్రహ్మ , బట్టుపల్లి నవీన్ , అంజయ్ , కొత్త లక్ష్మయ్ , నవనీత తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామికి వారికి తిరుప్పావడ సేవ...



**-శోభాయమానంగా న్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ...**
**-మాడ వీధుల్లో శోభాయమానంగా శ్రీనివాసుడి తీరు వీధి ఉత్సవ సేవ...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు. గురువారం సందర్భంగా సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. స్వర్ణగిరీశునికి సుమారు 450 కిలోల అన్న ప్రసాదం అనగా లడ్డు , వడ , తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో స్వామివారికి అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయఅర్చకులు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామి వారిని ఆర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ఘనంగా మేడే కార్మిక దినోత్సవం...



**రామాయంపేట మే 01 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

రామాయంపేట మండల కేంద్రంలో మేడే 139వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు అయ్యవారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఏఐటియూసి కార్మిక సంఘం నాయుకులు జెండాను ఎగరవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పార్వతి,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మాట స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్,కార్మిక సోదరులు మర్కు రాములు,భూమయ్య,నర్సింలు,ప్రభాకర్ గౌడ్,సిద్ధరాములు అల్లాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన గట్ల రమేష్ బాబు



**శంకరపట్నం:మే01(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల తహసిల్దార్ గా గట్ల రమేష్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ ల బదిలీలు జరగగా.. ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ బత్తుల భాస్కర్ హుజురాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో డీఏవో గా బదిలీపై వెళ్లగా,జమ్మికుంట తహసిల్దార్ గా పనిచేసిన గట్ల రమేష్ బాబు బదిలీపై శంకరపట్నం మండల తహసిల్దార్ గా గురువారం బాధ్యతలు స్వీకరించారు.నూతన తహసిల్దార్ రమేష్ బాబుకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

# ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో కేపీఎల్ 7 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**-దిగ్విజయం చేయండి...**

**-ఆదర్శ యూత్ సెక్రెటరీ: బొంగోని అభిలాష్ గౌడ్లి...**

**శంకరపట్నం:మే01(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

వేసవి సెలవులు పురస్కరించుకొని శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో కేపీఎల్ 7 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ క్రీడాకారుడు,మాజీ ఎంపీటీసీ ఏనుగుల అనిల్ పరిచయ కార్యక్రమం చేసుకోగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ టాస్ వేసి క్రీడలు ప్రారంభించారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి దోహదపడతాయని యూత్ సెక్రెటరీ అభిలాష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు మోయిన్,నాయకులు గోడిషాల ప్రవీణ్ గౌడ్,బొంగోని చందు,మధుకర్,సాయి యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రభంజనం



**జమ్మికుంట, మే 01( మన వార్త ప్రతినిధి):**

బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థులు 100 శాతం ఫలితాలతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ సునీల్ కుమార్ తెలిపారు. 560/600 మార్కులతో గంగారపు జెస్సికా ప్రథమ స్థానం,552/600 నాగల వైష్ణవి ద్వితీయ,540/600 దొడ్డే దేవిక తృతీయ స్థానాలతో వారి ప్రతిభ కనబరిచి విజయ దుందుభి మోగించారని తెలిపారు. ఇలా535/600 జంగిలి నవ్య శ్రీ, 534/600 అప్పల విష్ణువర్ధన్, 530/600 రాపెల్లి హిమాని, 529/600 మార్క అనన్య, 525/600 మూదం ఇందు, 516/600 డొంకటి వైష్ణవి, 509/600 బండి స్నేహ, 507/600 దొడ్డే క్షేత్ర, 506/600 ఉప్పు సౌమ్య, 501/600 బొనగాని రామ్ చరణ్, 500/600 మైసా స్నిగ్ధ ఇలా ఎన్నో ర్యాంకులతో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ 100 స్థాతం ఉత్తీర్ణతతో ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వై సునీల్ కుమార్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతో ముందు ఉండడం చాలా ఆనందంగా ఉందని స్కూల్ ఉపాధ్యాయ బృందం సమిష్టితో ఒక క్రమబద్ధమైనటువంటి ప్రణాళికతో ఉదయము, సాయంత్రము స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు పాఠంశాలు బోధించడం జరిగిందని అలాగే విద్యార్థులందరూ కూడా శ్రద్ధగా విద్యను అభ్యసించి ఈ విజయాన్ని సాధించడం జరిగిందన్నారు, స్కూల్ నుండి ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానం పొందినటువంటి విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించడం జరిగింది, సెయింట్ జోసెఫ్ స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రథమ స్థానం 560 మార్కులు సాధించిన జి జెస్సిక, ద్వితీయ స్థానం 552 మార్కులు సాధించిన ఎన్ వైష్ణవి, తృతీయ స్థానం 540 మార్కులు డి దేవిక సాధించిన వీరందరినీ కరస్పాండెంట్ వై సునీల్ కుమార్, ప్రిన్సిపల్ వేణుగోపాల శర్మ, ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ వై సునీల్ కుమార్ ,ప్రిన్సిపల్ జె వేణుగోపాల శర్మ ,స్కూల్ ఇన్చార్జి బుడిడ జాన్, ఉపాధ్యాయులు పీ సంపత్, మహమ్మద్ కరీం, జి గణపతి రెడ్డి, డి రాధిక ,శివకుమార్, డి శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరిలో నాన్ వెజ్ అమ్మకాలపై పలు అనుమానాలు...!




**యాదాద్రి భువనగిరి జిల్లా మె / 01 / మన వార్త ప్రత్యేక కథనం**

భువనగిరి పరిసర ప్రాంతాలలో రోజుకు పెరుగుతున్న మాంసం విక్రయాల షాపులు. జంతు వద శాలలు ఏర్పాటు చేయడం లేదు. దీంతో ఎక్కడ పడితే అక్కడ మేక మటన్ విక్రయాలు చేస్తున్నారు. పశు వైద్యాధికారులు పరిశీలించి ధ్రువీకరించి ముద్ర వేయాల్సినప్పటికీ ఆ నిబంధనలు పాటించడం లేదు. మురుగు కాలువాల పక్కన రోడ్లమీద బహిరంగంగా అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో దుమ్ము ధూళి మాంసం మీద పడి కలుషితంగా మారుతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనికి తోడు తూకంలో తేడాలు ఉన్నాయని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మాంసం అమ్మే వాళ్ళు ట్రేడ్ లైసెన్స్ పొంది ఉండాలి అన్న నిబంధన ఉన్నప్పటికీ ఇక్కడ అలాంటి లైసెన్సులు లేకుండానే మేక మాంసం అమ్మకాలు జరుగు తున్నాయి. ట్రేడ్ సర్టిఫికెట్ తో పాటు ఎన్ఓసి పత్రం కూడా కలిగి ఉండాలని ఉన్నప్పటికీ అలాంటివి ఇక్కడ లేవని తెలుస్తుంది. నిజానికి అమ్మకానికి వేసే మేకలు ఆరోగ్యంగా ఉన్నాయా..? లేక అనారోగ్యంగా ఉన్నాయా..? నిర్ధారణ పశు వైద్యుల అధికారులు చేయాల్సి ఉంది. కానీ ఇక్కడ అలాంటివి ఎవి కూడా జరగడం లేదు. అనారోగ్యాలతో ఉన్న చిన్న మేకపిల్లలు తీసుకొచ్చి ఆ మాంసాన్ని అమ్మకాలు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.భువనగిరితో సహా పలు పట్టణాలలో మేక మాంసం అమ్మకాలతో పలు అక్రమాలు జరుగుతున్నాయని , అనారోగ్యంతో ఉన్న వాటిని తీసుకొచ్చి కోసి మాంసంగా అమ్మేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి మున్సిపాలిటీలలో అమ్ముతున్న మేక మాంసానికి సంబంధించి మున్సిపాలిటీ అధికారులే బాధ్యత వహించాలి. కానీ పట్టణాలలో ఉన్న మాంసం అమ్మకదారులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలతోపాటు ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. నాణ్యతలేని మాంసం అమ్మకాలు యదేచ్చగా కొనసాగుతున్నాయని , ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మాంసం అమ్మకదారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సరిలేరు నీకెవ్వరు అనే విధంగా పేదింటి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



**మే.01 మన వార్త ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లాలోనే పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ట్రస్ట్ ఏదైనా ఉందంటే అది కడ్తాల్ మండలంలోని జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని చెప్పుకోవచ్చు. ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ నిరంతరం ప్రజాసేవ చేస్తూ ప్రజలతోనే మమేకమవుతూ వారికి ఏ కష్టం వచ్చినా తన సొంత కష్టంగా భావించి ట్రస్టు ద్వారా అనేక పేద ప్రజల సమస్యలనుపరిష్కరిస్తున్నారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అనేది పేద ప్రజలకు అండగా ఉంటుందనే భరోసాను కల్పిస్తున్నారు. పేదింటి టి ఆడపిల్లల పెళ్లిలకు మేనమామ కట్నం కింద 21000 తో పాటు పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు. తాజాగా కడ్తాల్ మండలం సాలార్పూర్ గ్రామానికి చెందిన నినావత్ అనిత చందర్ దంపతుల కుమార్తె స్వాతి వివాహానికి 21000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ డైరెక్టర్ లయక్ అలీ నాయకులు జైపాల్ గోపాల్ అంజి శ్రీకాంత్ బన్సీ దాస్య మల్లేష్ రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'పది' లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు షార్ట్ మెమోలు అందజేత




**ఇల్లంతకుంట మే 01(ప్రభ న్యూస్ ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు గురువారం రోజున షార్ట్ మెమోలు స్టడి సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ తెలిపారు. పాఠశాలలో 7గురు విద్యార్థులకు గాను ఏడుగురు విధ్యార్థులు పాస్ కావడం జరిగిందన్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాల ప్రదానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ,అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్ పర్సన్ దేశెట్టి పద్మ ,మాజీ సర్పంచ్ ఉడుతల వెంకటేశము లు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విధ్యార్థులు భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు అయ్యన్నగారి. హరికృష్ణా రెడ్డి,స్వామిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సబ్బని వెంకట్ పలు కుటుంబాలను పరామర్శ



**-శుభ కార్యక్రమాలకూ హాజరైన సామాజికవేత్త ...**

**జమ్మికుంట/ హుజూరాబాద్, మే 01( మన వార్త ప్రతినిధి):** ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ జెన్ ప్యాక్ట్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని సింగపూర్, బోర్నపల్లి, హుజురాబాద్ పట్టణంలోని పలు కుటుంబాలను గురువారం పరామర్శించారు. ఇటీవల పలు కారణాల రీత్యా మృతి చెందిన వారి ఫ్యామిలీస్ ను కలిసి వారిలో మనోధైర్యాన్ని నింపారు. సింగపూర్ కు చెందిన ఆటో డ్రైవర్ రాకేష్ తల్లి మృతిచెందగా, ఆ కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బోర్నపల్లికి చెందిన జీవన్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందగా, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యానికి సంబంధించి సాయంపై హామీ ఇచ్చారు. అనంతరం వెంకట్ పలు శుభ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. వెంకట్ వెంట అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను 5 శాతం రిబేట్ లో జమ్మికుంట ప్రథమ స్థానం..




**-పలువురి ప్రశంసలు..**

**-మూడు కోట్ల నిధులు మంజూరు.**

**జమ్మికుంట, మే 01( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రం ప్రతి సంవత్సరం మాదిరిగా ఏప్రిల్ నెలలో 5 శాతం రిబేట్ కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా 13 కార్పొరేషన్ లతో కలుపుకొని, 151 మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వయంగా కొంత మంది బిల్ కలెక్టర్ లకు, వార్డు ఆఫీసర్ లకు ఫోన్ చేసి ఆస్తి పన్ను చెల్లించడంలో మక్కువ చూపడం, మన జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని తెలుసుకొని ఆస్తి పన్ను చెల్లించడం హర్షణీయమని కమిషనర్ అన్నారు. తెలంగాణలో సైతం ఆస్తి పన్ను మొదటి సరిగా 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు. గతంలో ఆస్తి పన్ను వసూళ్లలో సైతం మొదటి స్థానంలో నిలవడం జరిగిందని, ఇప్పుడు 5 శాతం రిబేట్ లో ఆర్ ఐ, ఆర్ ఓ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ప్రజలకు ఆస్తి పన్ను వసూళ్లపై వ్యక్తిగతంగా కలిసి వారికి పన్నులు చెల్లించడంలో లాభాలు వారికి క్లుప్తంగా వివరించి, ఆస్తి పన్ను వసూలు చేశారని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూళ్లలో మొదటి స్థానం సాధించడం పట్ల సీ.డి.ఏం.ఎ. పలువురు ఫోన్ లో అభిందించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు గాను జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికై మూడు కోట్ల రూపాయల నిధుల ప్రొసీడింగ్ కాపీని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇంత గొప్ప స్థానాన్ని అధిరోహించడానికి సహకరించిన, మాజీ ప్రజా ప్రతినిధులకు, మీడియా మిత్రులకు, పట్టణ ప్రజలకు, వర్తక, వ్యాపారస్థులకు, మున్సిపల్ ఆర్.ఐ., ఆర్.ఓ., అధికారులకు,వార్డు ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జమ్మికుంట తహశీల్దార్ గా సీ హెచ్ రాజు..



**జమ్మికుంట, మే 01( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట తహశీల్దార్ గా సి హెచ్ రాజు పదవి బాధ్యతలు చేపట్టారు.సాధారణ బదిలీల్లో భాగంగా జమ్మికుంట తహశీల్దార్ గా సీ హెచ్ రాజు గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇంతకముందు ఇతను కరీంనగర్ రూరల్ లో విధులు నిర్వహించారు.ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ రమేష్ బాబు బదిలీపై శంకరపట్నం వెళ్ళగా నూతన తహశీల్దార్ గా రాజు బాధ్యతలు చేపట్టారు. నూతన తహసిల్దార్ కు సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన తసిల్దార్ మాట్లాడుతూ అందుబాటులో ఉంటూ వృత్తిరీత్యా ప్రజలకు సేవలందిఇస్తానని తెలిపారు.

## ఐస్‌వాటర్ ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని

# నిపుణులు హెచ్చరిక..



వేసవిలో ఎన్ని నీళ్లు తాగినా దాహం తీరదు. దాంతో మామూలు నీటికి బదులుగా ఫ్రిజ్‌లోని చల్లని నీటిని తాగడానికే ఆసక్తి చూపుతారు. ఇందుకోసం ఒకేసారి రెండుమూడు రోజులకు సరిపడా నీళ్లను బాటిళ్లలో నింపి ఫ్రిజ్‌లో పెట్టేస్తుంటారు. మరికొందరు బద్ధకస్తులైతే.. వారానికి సరిపడా స్టాక్‌ను ఒక్కసారే ఫ్రిజ్‌లో లోడ్ చేసేస్తారు. అయితే, తాగునీటిని ఇలా రోజుల తరబడి ఫ్రిజ్‌లో స్టోర్ చేయడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాగునీటిని రిఫ్రిజిరేటర్లో 24 గంటలు మాత్రమే ఉంచాలని చెబుతున్నారు. అంతకుమించి నిల్వ చేస్తే.. ఆ నీటిలో బ్యాక్టీరియా పెరుగుతుందట.ఈ నీరు ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కాబట్టి, ఫ్రిజ్‌లో ఉంచే తాగునీటిని ప్రతి 24 గంటలకు మార్చడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక ప్లాస్టిక్ బాటిళ్లలో నీటిని నిల్వ చేయడం కూడా ఏమాత్రం మంచిదికాదని అంటున్నారు. అలాగే, ఫ్రిజ్ నీటిని తాగడంలోనూ కొన్ని జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు. ఫ్రిజ్‌లో ఉంచిన ఐస్ వాటర్‌ను అలాగే తాగకూడదు. చల్లదనం తగ్గిన తర్వాతే తీసుకోవాలి. ఎందుకంటే.. ఐస్‌వాటర్ నాడీ వ్యవస్థను చల్లబరుస్తుంది. దాంతో హార్ట్‌రేట్ తగ్గుతుంది. కొందరిలో ఈ పరిస్థితి గుండెపోటుకు దారితీస్తుంది. అదేవిధంగా భోజనం చేసిన వెంటనే చల్లని నీరు తాగితే.. శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. తద్వారా బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఇక నిత్యం చల్లటి నీళ్లు తాగడం కూడా జీవక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. రోగ నిరోధక శక్తినీ తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా చల్లని నీరు తాగడం వల్ల మలబద్ధకం, గ్యాస్, కడుపునొప్పి సమస్యలూ చుట్టుముడతాయి. చల్లటి నీళ్లు నోటి ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తాయి. వీటివల్ల చిగుళ్ల నొప్పితోపాటు దంతాలు వదులుగా మారుతాయి. గొంతు ఇన్ఫెక్షన్ల ప్రమాదం కూడా ఉంది. ఇక మైగ్రేన్, సైనస్ సమస్యలు ఉన్నవారు.. వేసవిలోనైనా చల్లని నీటికి దూరంగా ఉండటమే మంచిది. ఒకవేళ వేసవిలో చల్లని నీరు తాగాలనిపిస్తే.. కుండ నీటిని తాగడం ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.




# జమ్మికుంట లో ఘనంగా మేడే వేడుకలు..



**జమ్మికుంట, మే 01( మన వార్త ప్రతినిధి):** మేడే వేడుకలు జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు.మేడే సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కార్మిక భవనం వరకు ర్యాలి నిర్వహించారు. సహకార సంఘం వైస్ చైర్మన్ పింగిలి రమేష్,నాయకులు సామ్రాజ్యం పాల్గోని ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రపంచ కార్మిక శక్తిని ఏకం చేసిన రోజు శ్రమ దోపిడి బానిస బతుకులకు స్వస్తి చెప్పిన రోజు కార్మిక హక్కుల కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన యోధులను స్మరించుకుంటూ మే 01 న ప్రపంచ కార్మిక దినోత్సవంగా మేడే వేడుకలు జరుపుకుంటామని చెప్పారు.కార్మిక హక్కుల సాధన సాకారం చేసిన రోజున మేడే జరుపుకుంటారని తెలిపారు. కరోనా కష్టకాలంలో మున్సిపల్ కార్మికులు ప్రజలకు ఎనలేని సేవలందించారని తెలిపారు.అసంఘటిత కార్మికులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల కొరకు నిరంతరం కృషి చేయాలని 24 గంటల పని దినాన్ని కుదించి, ఎనిమిది గంటలకే పరిమితం చేసిన ఘనత కార్మికుల ఐక్యత వల్ల ఏ సాధ్యమైందని వారంతా స్పష్టం చేశారు. నేటి పాలక వర్గాలు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని దీనిని తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు పరిచి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టి యాజమాన్యాలకు కొమ్ముకాయాలని ప్రయత్నిస్తుందని, దీనిని కార్మిక కర్షకులంతా వ్యతిరేకించాలని వారు కోరారు.కార్మిక సంఘాల నాయకులు, హమాలీ, దాడువాయి కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రారంభం..



**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**

**ఇల్లంతకుంట మే 01 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాష్ట్రంలో తొలిసారిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆలోచనల నుండి రూపు దాల్చి తమ గ్రామం నుండి తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ గురువారం రోజున ప్రారంభోత్సవం చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ కవ్వంపల్లి అనురాధ సత్యనారాయణ వారితో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొని,మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 3 రోజులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల సినియర్ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాగందుల ప్రసాద్,సురేందర్ రెడ్డి,తిరుమల నర్సయ్య,ఎలుక రామస్వామి,బంగారి అంజయ్య,జేరిపోతుల పర్శరం,ఏం.రాజు,సిహెచ్ ప్రదీప్ రెడ్డి,ఎలుక అనిల్,మామిడి రాజెల్లయ్య,దాసరి శివరాం,ఒగ్గు మధు,నిఖిల్ యాస మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డైరెక్టర్లు,యువనాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఫలితాలను యువత అందిపుచ్చుకోవాలి..



**-మంత్రి దామోదర్ రాజనర్సింహ యూనివర్సిటీ విద్యార్థులకు దిశా నిర్దేశం...**

**-సమస్యల పరిష్కారానికి సీఎం దృష్టికి తీసుకెళ్తానని...**

**సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మే 1, మనవార్త.** రాష్ట్రం లోని వివిధ యూనివర్సిటీల నుండి వచ్చిన విద్యార్థి నాయకులతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఎస్సీ వర్గీకరణ, భూభారతి, కుల గణనలతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు, యూనివర్సిటీలలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై హైదరాబాదులోని తన అధికారిక నివాసంలో చర్చించారు. సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్రంలో విద్యార్థి నాయకులు సామాన్యులకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ ఫలితాలను ఆయా వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యవంతులను చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలలోని మహిళలు తమ సాధికారత సాధించుకునేలా ముందుకు రావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ యూనివర్సిటీ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. త్వరలో రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాల నోటిఫికేషన్లను విడుదల చేయబోతున్నామన్నారు. యూనివర్సిటీల లోని ఎస్ సీ, ఎస్ టీ,బీసీ విద్యార్థులందరూ ఉద్యోగాలు సాధించేందుకు సన్నద్ధం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పై అవగాహన పెంచుకోవాలని, అలాగే విస్తృత ప్రచారానికి విద్యార్థి నాయకులు కృషి చేయాలని మంత్రి సూచించారు. వివిధ యూనివర్సిటీలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి విద్యార్థి సంఘాల నాయకులు తెచ్చారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ ఇచ్చారు.రాష్ట్రం లో నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం ను సామాన్య ప్రజలకు చేరువయ్యేలా ప్రజా ప్రభుత్వం గణనీయమైన చర్యలకు శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే, రాష్ట్రంలో రైతుల మేలు కోసం భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. రైతులకు భూమిపై ఉన్న తమ హక్కులను సులువుగా తెలుసుకునేలా చట్టంలో మార్పులను తెచ్చామన్నారు. పారదర్శకంగా భూ భారతి చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోతున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహ విద్యార్థులకు భూభారతి చట్టంపై మంత్రి అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తమ యూనివర్సిటీలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చేరేలా విద్యార్థి నాయకులు కృషి చేయాలనీ మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు జి. మల్లేశం, సామాజికవేత్త,పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, వివిధ యూనివర్సిటీలకు చెందిన విద్యార్థి నాయకులు వేల్పుల సంజయ్,విద్యార్థి జేఏసీ నాయకులు చంద్రశేఖర్, తాళ్లూరి అజయ్, శరత్ నాయక్, కే రాజు,ప్రణతి, నిఖితనాయక్ లు పాల్గొన్నారు.

# కేంద్ర క్యాబినెట్ సంచలన నిర్ణయం..



**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్.**

**కరీంనగర్, మే 01( మన వార్త ప్రతినిధి):**దేశవ్యాప్తంగా జనగణన తో పాటు సమగ్రకుల గణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షనీయం అన్ని బీసీ సంఘాలు అనుబంధ సంఘాలు కుల సంఘాలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తు నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ , హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ మరియు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంక్షేమం సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్ విశ్రాంతి లేకుండా నిర్విరామంగా చేసిన ఉద్యమ ఫలితమే ఈ విజయం అని చెప్పారు.ఏప్రిల్ రెండవ తారీఖున ఢిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్లో దాదాపు 2000 బీసీ శ్రేణులతో జాజుల శ్రీను నేతృత్వంలో విజయవంతంగా జరిగిన బిసి పోరు గర్జన ఫలితమే ఈరోజు కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం అని, ఈ విజయానికి సహకరించిన అన్ని బీసీ సంఘాలకు అనుబంధ సంఘాలకు కుల సంఘాల నాయకులకు ధన్యవాదాలు అని తెలిపారు.మన ఉద్యమం ఇంతటితో ఆగి పోకూడదు మేమెంతో మాకు అంత మన వాటా మనకు దక్కేంతవరకు కొనసాగుతూనే ఉండాలి అప్పటివరకు ఎప్పటి లాగానే జాజుల శ్రీను అన్న తో మేము అడుగులో అడుగు కలిపి గొంతుకి గొంతు తోడై కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు . %ఎ%ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి అలాగే క్యాబినెట్ సభ్యులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదములు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,బిసి యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుంపట్ట పల్లి మురళి, విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు బియ్యని తిరుపతి , బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి కుసుంబ ఆదర్శ్ , గుమ్మడి శ్రీనివాస్ , ప్రసాద్ తోపాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.